ఖైరతాబాద్

నమస్తే తెలంగాణ

శుక్రవారం 19 జనవరి 2024

FRIDAY, JANUARY 19, 2024

## వడ్డెరల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు జ్ఞాపికతో పాటు వినతి పత్రం ఇస్తున్న వడ్డెర సంఘం ప్రతినిధులు

జూబ్లీహిల్స్, జనవరి 18: వడ్డె ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించినందుకు కృతజ్ఞతగా గురువారం ఆ సంఘం ప్రతినిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రగతి భవన్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెరల సమస్యలపై త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు, వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య తెలిపారు. ఈ మేరకు వడ్డెరల సమస్యలపై వినతిపత్రం సమర్పించగా.. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## 22న గంగపుత్రుల 'గోస'కు తరలిరావాలి



హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్.కె.ప్రసాద్

హిమాయత్‌నగర్, జనవరి18: రాష్ట్రంలోని గంగపుత్రుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో జరిగే గంగపుత్రుల గోస కార్యక్రమానికి గంగపుత్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గంగపుత్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కె.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రుల మత్స్య సొసైటీలో ఇతర కులాలకు సభ్యత్వాలు ఇవ్వ వద్దని, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌లో ఐఏఎస్ అధికారిని నియమించి, మత్స్యశాఖ ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో నిర్మించే ఫిష్ మార్కెట్లలో గంగపుత్రులకు ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ స్కీమ్‌లను వర్తింప జేయాలని కోరారు. ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22న జరిగే ధర్నా కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపీ ఆర్. కృష్ణయ్య, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర సలహాదారు దీటి రాంచందర్, పొలిటికల్ ఇన్‌చార్జి సింగారం రవీందర్, నగర ఉపాధ్యక్షుడు పూస రాజ్ కుమార్, నగర కార్యదర్శులు అలకంటి బాల్‌రాజ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు ఉపకరణాలు..



జూబ్లీహిల్స్, జనవరి 18: విద్యార్థులకు ఎన్‌సీసీతో భవిష్యత్‌లో విద్య, ఉద్యోగ రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు 8వ తరగతి నుంచే ఎన్‌సీసీలో శిక్షణ పొందాలని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.నవీన్ యాదవ్ అన్నారు. గురువారం యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎన్‌సీసీ ఉపకరణాలు ఉచితంగా అందజేశారు.




**BEFORE THE ADMINISTRATIVE-GENERAL-STATE SUCCESSION COURT (FOR THE STATE OF TELANGANA) (TESTAMENTARY & INTRESTED JURISDRICTION) AT: HIGH COURT HYDERABAD DISTRICT JUDGE CADER CA NO: 42/2023**

Between:
1. Lakshmi Manthena
2. Penmetcha Sreedevi
3. Penmetcha Parvathi Raju ..........Petitioners

and

1. M/s. Deccan Cements Limited
Rep By its Company Secretary
H.No: 6-3-666/B, Somajiguda
Hyderabad-500 082, Telangana State
2. To All concern. ..........Respondents

**NOTICE**

The above named petitioners have filed the above CA No:42/2023 for grant of succession certificate / letter of administration U/s29 of the Administrative General Act, 1963 in respect of claim placed by petitioners against the Group Insurance Scheme Policy of L.I.C. of India taken by Deccan Cements Limited in lieu of EDLIS, 1976, vide master policy No.504000587. The said CA is posted on 16-02-2024, 11.00 AM., If anybody gets objections for the grant of the above relief in favour of petitioners, they may file their objection/s before undersigned on the said date. Otherwise, the matter will be heard and decided as per the rules.

By Order
Administrative General Court
**Ch. Shanthi Vidhya Sagar**
Perla Naresh Babu & Advocates
# Plot No. 92, 5th Floor, Road No. 1,
Jubilee Hills, Hyderabad-500 034, 9397656297 / 7013351866

**అడ్మినిస్ట్రేటివ్ జనరల్ స్టేట్ సక్సెషన్ కోర్టు ముందు(తెలంగాణ రాష్ట్రం కొరకు) (టెస్టామెంటరీ అండ్ ఇంటరెస్టెడ్ జురిస్‌డిక్షన్) ఉన్నత న్యాయస్థానం హైదరాబాద్ వద్ద, జిల్లా జడ్జి స్థాయి సి.ఏ. నం. 42/2023**

1. లక్ష్మి మంతెన
2. పెన్మెచ్చ శ్రీదేవి
3. పెన్మెచ్చ పార్వతి రాజు .... పిటిషన్ దాఖలు చేసిన వారు

మరియు

1. M/s. దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్
కంపెనీ సెక్రటరీ ప్రాతినిధ్యంలో
ఇంటి నం. 6-3-666/B, సోమాజిగూడ
హైదరాబాద్-500082, తెలంగాణ రాష్ట్రం
2. సంబంధం ఉన్న వారు అందరు .... ప్రతివాదులు

**ప్రకటన**

EDLIS, 1976, మాస్టర్ పాలసి నం. 504000587కి బదులుగా దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారు తీసుకున్న ఎల్ఐసి గ్రూప్ ఇన్సురెన్స్ స్కీమ్ పాలసి క్లెయిమ్ కొరకు అడ్మినిస్ట్రేటివ్ జనరల్ యాక్ట్ 1963 సెక్షన్ 29 క్రింద సక్సెషన్ సర్టిఫికెట్ లెటర్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ మంజూరు కొరకు పైన తెలిపిన పిటిషనర్‌దారులు సి.ఏ. నం. 42/2023తో కోర్టు వారికి అర్జి పెట్టుకున్నారు. పైన చెప్పబడిన సి.ఏ. ది. 16.2.2024 ఉ॥ గం॥11.00ని లకు బట్వాడా చేయబడినది. పిటిషన్‌దారులకు అనుకూలంగా జారీచేయబడిన ఈ వివాదంపై ఎవరికైనా అభ్యంతరం ఉన్న యెడల వారి అభ్యంతరము/లను పైన తెలిపిన తేదిలోపల క్రింద పేర్కొనబడిన అధికారికి పంపగలరు. లేనిచో ఈ విషయముపై కోర్టు వారి తీర్పు వెలువడును, నియమావళి ప్రకారం నిర్ణయం తీసుకోబడును.

అడ్మినిస్ట్రేటివ్ జనరల్ కోర్టు వారి ఆదేశముతో
సిహెచ్. శాంతి విద్యా సాగర్
పెర్ల నరేష్ బాబు అండ్ అడ్వకేట్స్
ప్లాట్ నం. 92, 5వ అంతస్తు, రోడ్ నం.1,
జూబిలి హిల్స్, హైదరాబాద్-500 034 9397656297 / 7013351866

# భారీ వాహనాలకు నో ఎంట్రీ

**నో ఎంట్రీ సమయం ఉదయం 7 నుంచి.. 11.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి.. రాత్రి 10 గంటల వరకు**



నార్సింగిలో నిర్వహించిన తనిఖీల్లో పాల్గొన్న నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.మధుసూదన్ రెడ్డి

మణికొండ, జనవరి 18: ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ వాహనాల రాకపోకలకు సంబంధించి సమయాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం నార్సింగి ప్రాంతంలో ఆయన ట్రాఫిక్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణ విధిస్తున్నామన్నారు. నో ఎంట్రీ నోటిఫికేషన్ ప్రకారం నో ఎంట్రీ సమయం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆర్ఎంసీలు, డీసీఎంలు, లారీలు, గూడ్స్ వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమన్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంసీలు, డీసీఎంలు, ఇతర గూడ్స్ వాహనాలు ఉదయం 11.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే నడపాలన్నారు. టిప్పర్లకు రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. రోజు రోజుకు ట్రాఫిక్ పెరుగుతుండటంతో భారీ వాహనాలపై పకడ్బందీగా నియంత్రణ ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెళ్లిన వారిపై ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ నెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు డీసీఎంలు 911, ఆర్ఎంసీ, లారీలు, టిప్పర్లపై 1658 కేసులు నమోదు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల వేడుకలు



ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఆయన నటించిన తొలిసినిమా 'మన దేశం' స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మనదేశం సినీ నిర్మాత, సీనియర్ నటి కృష్ణవేణి సినిమా విశేషాలను గుర్తు చేసుకున్నారు. మనదేశం దర్శకుడు ఎల్వీ ప్రసాద్ కుమారుడు రమేశ్ ప్రసాద్, ఎఫ్ఎన్‌సీసీ అధ్యక్షుడు ఆదిశేషగిరిరావు, నందమూరి మోహనకృష్ణ, పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాథ్‌సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ, ఎన్టీఆర్ లిటరేచర్ సావనీర్ కమిటీ చైర్మన్ జనార్దన్, ఎమ్మెల్సీ రమణ, నిర్మాత ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

– బంజారాహిల్స్, జనవరి 18

## దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్, జనవరి18: కింగ్‌కోఠి షేర్‌ఘాట్‌లో ఉన్న ఖైరతాబాద్ మైనార్టీ బాలికల గురుకుల స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ నర్మదా గురువారం తెలిపారు. 2024– 2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6,7,8,9 తరగతులకు మైనార్టీ విద్యార్థుల నుంచి మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తు కోసం www. tmreistelangana. cgg.gov. inలో సంప్రదించాలని, కింగ్‌కోఠిలోని స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## డ్రైనేజీ లైన్ సామర్థ్యాన్ని పెంచాలి



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు వినతిపత్రం ఇస్తున్న తుమ్మల బస్తీవాసులు

బంజారాహిల్స్, జనవరి 18: ఖైరతాబాద్ డివిజన్ పరిధి, తుమ్మల బస్తీలోని నాసర్ స్కూల్ సమీపంలో డ్రైనేజీ లైన్ సామర్థ్యాన్ని పెంచాలని సమైఖ్య భారతి యూత్ అసోసియేషన్ నాయకులు గురువారం ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన డ్రైనేజీ లైన్ పాడైపోవడంతో తరచూ మురుగునీరు పొంగిపొర్లుతోందని, మంచినీటిలో కలుస్తూ ఆరోగ్యానికి ముప్పుగా మారిందని స్థానికులు తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా లైన్ సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త లైన్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

## సమస్యలు లేకుండా చర్యలు



జలమండలి మేనేజర్ రాజేందర్‌కు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్, జనవరి 18: తాగునీటి, సీవరేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌లోని ముబారక్ గల్లీలో తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం బస్తీలో స్థానిక నాయకులతో పాదయాత్ర నిర్వహించడంతో పాటు అధికారులతో కలిసి ఎస్పీఆర్ హిల్స్‌లోని వినాయక్‌నగర్, ఇందిరానగర్ ఫేస్–1లో వాటర్, సీవరేజీ, రోడ్ల సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజేందర్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ వణిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి..

హిమాయత్‌నగర్, జనవరి 18: గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు ఉన్నాయని, ఆ పేర్లను వెంటనే తొలగించాలని, లేని పక్షంలో సినిమా ప్రదర్శనలను అడ్డుకుంటామని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ మతి భ్రమించి విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టాడని ఆరోపించారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేయగా, లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని తీసుకువచ్చాడని గుర్తు చేశారు. అలాంటి మహా నేతల పేర్లను గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి..



హిమాయత్‌నగర్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మహాలక్ష్మి రామన్‌గౌడ్

హిమాయత్‌నగర్, జనవరి 18: బస్తీలు, కాలనీలతో పాటు అపార్ట్‌మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్‌గౌడ్ కోరారు. గురువారం హిమాయత్‌నగర్ వీధి నం. 6,7లలో పర్యటించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. మంచి నీరు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నారాయణగూడలోని జలమండలి డీజీఎం సన్యాసీరావుకు సమాచారమిచ్చి.. మంచినీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేష్, జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

ఖైరతాబాద్, జనవరి 18 : మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఏఎస్ఐ శ్రీరాములు కథనం ప్రకారం.. ఖైరతాబాద్‌లోని బీజేఆర్‌నగర్‌కు చెందిన ఎండీ గౌస్ పాషా (43) పెయింటర్. మూడేండ్లుగా అతడికి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఎర్రగడ్డ మానసిక చికిత్స కేంద్రంలో వైద్యం అందిస్తున్నారు. ఈ నెల 10న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి గౌస్ పాషా ముంబైలోని దాదర్‌లో ఉన్నాడని చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి వెతకగా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు సమాచారమివ్వాలని పోలీసులు కోరారు.



ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన మహేశ్ కుమార్‌గౌడ్‌ను శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకుడు, సహకార సంఘం డైరెక్టర్ జీవన్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– శంషాబాద్ రూరల్, జనవరి 18

## 20న వీరశైవ లింగాయత్ సంఘం దశాబ్ది ఉత్సవాలు



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న సంగమేశ్వర్, ఈశ్వరప్ప, శివశంకర్ తదితరులు

ఖైరతాబాద్, జనవరి 18: రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఈ నెల 20న ఉదయం 11గంటల నుంచి దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి దినేశ్ పాటిల్, కోశాధికారి కె.రాచప్ప, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పి. శివశరణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లింగాయత్‌లకు అత్యంత ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఆత్మగౌరవ భవనానికి స్థలంతో పాటు నిధులను సైతం కేటాయించిందన్నారు. ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. తమ సామాజికవర్గాన్ని గౌరవించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లింగాయత్‌ల కోసం ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి.. పేదలకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ఓబీసీలో కలిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. 20న జరిగే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మల్లికార్జున్, విద్యుల్లత, అశ్విని, భరత్, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కలహాలతో ఆత్మహత్య

బండ్లగూడ, జనవరి 18 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ గోల్డెన్ హోటల్ బ్యాక్ సైడ్ ఉన్న ఓ స్కూల్‌లో కొంతకాలంగా ఆంజనేయులు (40) వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం పాఠశాల ముగిసిన తర్వాత అతడు మద్యం సేవించి ఇంటికి వెళ్లి భార్యతో గొడవపడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్రమణల తొలగింపు

బంజారాహిల్స్, జనవరి 18: షేక్‌పేట మండల పరిధిలోని సుమారు 300 గజాల్లో వెలిసిన ఆక్రమణలను రెవెన్యూ సిబ్బంది గురువారం తొలగించారు. సర్వే నంబర్ 61, 64లోని షేక్‌పేట విలేజ్ పరిధిలో టీఎస్ 29, బ్లాక్–డి, వార్డు 12లో సుమారు 300 గజాల స్థలాన్ని సీలింగ్ సర్‌ప్లస్‌గా గుర్తించి, ల్యాండ్ బ్యాంక్‌లో ఉంచారు. అలీ ముద్దీన్ అనే వ్యక్తి ఆక్రమణలకు పాల్పడుతున్నాడంటూ ఫిర్యాదులందుకున్న షేక్‌పేట రెవెన్యూ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ ఆక్రమణలను తొలగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఈఆర్వో సేవా ఎస్లావత్

## ఓటరు నమోదుకు స్పెషల్ క్యాంప్‌లు..

జూబ్లీహిల్స్, జనవరి 18: ఓటరు నమోదు, సవరణకు స్పెషల్ సమ్మరి రివిజన్ చేపడుతున్నామని, ఈ మేరకు ఈ నెల 20,21 తేదీల్లో స్పెషల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ పేర్కొన్నారు. గురువారం యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శని, ఆదివారాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంటారన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ సిబ్బందికి నూతన ఓటరు నమోదు, సవరణ, అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 18 ఏండ్లు నిండిన యువతీ యువకులతో పాటు ఆయా ప్రాంతాలలో కొత్త వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. చనిపోయిన వారి పేర్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు కమల్, బాలరాజ్, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి



ఫిలింనగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్,జనవరి 18: స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని ఫిలింనగర్‌లోని ఆయన విగ్రహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎఫ్ఎన్‌సీసీ కార్యదర్శి మోహన్ ముళ్లపూడి, ఫిలింనగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణతో పాటు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు జాతి గౌరవాన్ని పెంచిన మహానటుడు ఎన్టీఆర్ అని, సినిమాలతో పాటు రాజకీయాల్లో ఎంతో మందిని ప్రోత్సహించిన మహనీయుడని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కొనియాడారు. ఎన్టీఆర్‌ను మించిన నటుడు తెలుగు సినీ పరిశ్రమలో లేరని పేర్కొన్నారు.

### మణికొండలో..

మణికొండ, జనవరి 18: మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీ రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపురి కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొడ్యూసర్ కౌన్సిలర్ సెక్రటరీ ప్రసన్నకుమార్, చిత్రపురి కాలనీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ వల్లభనేని హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి సేవలను గుర్తు చేసుకున్నారు. చిత్ర పరిశ్రమ కార్మికుల శ్రేయస్సు కోసం ఆయన పడ్డ కృషి వల్లే చిత్రపురి కాలనీ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కమ్మ సంఘం అధ్యక్షుడు బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపురి కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నందమూరి రామకృష్ణ

### జూబ్లీహిల్స్‌లో..

జూబ్లీహిల్స్, జనవరి18: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని లేబర్ అడ్డా వద్ద టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ మోహన్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి, ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోస్, కార్యదర్శి జగదీశ్, తెలంగాణ తేదేపా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ చౌదరి, నాయకులు శ్రీశైలపు మహానంది, సాయినాథ్ యాదవ్, చిట్టిబాబు, మహ్మద్ రఫీ, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి ఒక ఏరియా ఆఫీస్ సికింద్రాబాద్ వద్ద ఉన్న వారు తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, కోకాపేట గ్రామం వద్ద గల 300 చదరపు గజాల విస్తీర్ణపు సర్వే నం. 107/AA & 107/EEలో 4067 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా కలిగి గ్రాండ్ బౌలెవార్డ్‌లోని మొత్తం విల్లా నం. 12 గల ఆస్తికి సంబంధించి సింగవరపు వెంకట రమణకు అడ్వాన్స్ ఇచ్చుటకు ఫైల్ నెం. 7001050001893లో రుణం పరిశీలించుటకు ప్రతిపాదిస్తున్నారు. ఒక లింక్ డాక్యుమెంట్ అనగా డాక్యుమెంట్ నెం. 5097/2013, ఎస్ఆర్ఓ, గండిపేట గల నిర్మాణ అగ్రిమెంటు పోయినదని మరియు అది దొరకలేదని నా క్లయింట్లకు తెలియజేయడం జరిగినది.
సదరు ఆస్తికి సంబంధించి ఏవిధమైన క్లెయిమ్‌లు లేదా నా క్లయింట్లచే అడ్వాన్స్ చేయబడే రుణం కొరకు ఏదేని అభ్యంతరం కలిగిన ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా వాటిని దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో సింగవరపు వెంకట రమణ పేరున రుణ దరఖాస్తును నా క్లయింట్లు పరిశీలిస్తారు. ఆ తరువాత తెలిపే ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు మరియు రద్దుచేసుకున్నట్లుగా భావించబడును.

సం/- **బి. సాయిరాం కృష్ణ,** అడ్వకేట్
ప్లాట్ నెం. 50, సౌజన్య కాలనీ, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ కంటోన్మెంట్, **సెల్: 9849330409, 9849434951**

**GENERAL NOTICE**

That I am informing to all persons and General Public through this notice that my Client **SRI KALLURI KARTHIK REDDY** S/o Sri Kalluri Ramalinga Reddy aged about 36 years Occupation Business R/o Flat No.12, Road No. 21, Alkapuri Township, MANIKONDA, Hyderabad, Ranga Reddy District, Telangana have lost his Original Sale Deed (Link) Document No. **11613/1990** dt. 01.09.1990 registered at Ranga Reddy District Registrar Office, belongs to his immovable Property Plot No. 12, admeasuring 200 Square Yards in Part of Sy No. 93, situated at NEKNAMPURA Village RAJENDRANAGAR Mandal Ranga Reddy District, Telangana, and some other important documents, while travelling RAJENDRANAGAR to his residence via NARSINGI. That my Client genuinely requesting all if any person/s who finds it is solicit to return the same to us at below mention address or finder may please approach, otherwise contact us given Cell Numbers. Weighed against that, my Client will give fair exchange for their effort and output i.e., equal to your time and effort.

Sd/- **A. VENKATA RAMANA REDDY**
Advocate
**Cell No. 9440401098.**
**Contact address:**
**SRI KALLURI KARTHIK REDDY**
S/o Sri Kalluri Ramalinga Reddy, R/o Flat No.12, Road No. 21, Alkapuri Township, MANIKONDA, 500 089, Hyderabad, Ranga Reddy District, Telangana.
**Cell No. 7993959693.**
Date:18.01.2024, Hyderabad.

**PUBLIC NOTICE**

Date:18-01-2024

The general public here by informed that my clients 1) **Smt. V. SAROJINI, W/o. Sri. V. KAMARAJU GUPTHA,** aged about 67 years, Occ: House Wife, R/o. S.B.I-31, Sector-7, M. V. P. Colony, Visakhapatnam, Andhra Pradesh State. Presently at Flat No. 401, Plot No 25, Satya Sai Residency, Mitra Hills Colony, Near Relent Less, Badminton Club,Nizampet High-tension Road, Hydernagar, Medchal - Malkajgiri District, Telangana State-500085. Aadhaar No. **6360 3741 2919**, Mobile No.97033 85542. 2) **Smt. K. SURYAKANTHAM alias VELAGA SURYAKANTHAM, W/o. K.V. S.S. APPALA RAJU,** aged about 45 years, Occ: Lecturer, R/o. B-405, Balaji Indraprasth Apartments, Gandhinagar, Telangana State-500020. Pan No.**AKUPK 4347G,** Presently at # 122 Royal Appian Crescent, Concord, Postal Code ONL4 K5L6, CANADA, Passport No. A1484805. **Executant No.2**, Represented by her G.P.A. Holder: **Smt. V. SAROJINI, W/o. Sri. V. KAMARAJU GUPTHA,** that my clients already purchased the Vacant Farm Land bearing No.27, admeasuring **1173.33 Sq. Yards** or Ac. 980.90 Sq. Mtrs., **In Survey No's. 361, 362, 363A, and 363/AA** of "BEUTY WORLD PHASE-VII", Situated at **NARKHODA REVENUE VILLAGE,** Shamshabad Revenue Mandal, Under Narkhoda Grampanchayath, Ranga Reddy District, Bounded by North - 40' Wide Road, South: Farm Land No. 26, East: Farm Land No. 28, West: 33' Wide Road, through Registered Vide Sale Deed Document No.**9198/2005**, Book-1, dated: 08-August-2005, Regd. at S.R.O. Shamshabad, Ranga Reddy District, of valuable sale consideration amount, was misplaced On 02nd December 2023, at approx 11:00 am to 12:00 pm, at Near S.R.O. Shamshabad, Ranga Reddy District, Telangana State. I recognized I left my File in the Xerox Shop, there was my/our above referred property one of the SALE DEED Original Document No. **9198/2005,** was misplaced by my client, if anybody is having objection with regard the above said schedule property then they shall contact the undersigned with relevant documents within in (7) seven days of this Publication, otherwise the parties will proceed for the registration of the property and if any other formalities. Thereafter no objection will be entertained.

**Sd/- P. JANARDHAN, Advocate.**
Off: H.No.5-4-1689/1/N,
Shop No's.9 & 10, S.R.O. Building,
Vanasthalipuram,
Ranga Reddy District (T.S).
Mobile No: **9391023823**